# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ ఆహార దినోత్సవం.

**ఆత్మకూరు సుదర్శనం శెట్టి సౌజన్యంతో లైఫ్ పరివర్తన హెచ్ఐవి బాలల కేంద్రానికి ఆహార సరుకుల పంపిణీ.**

**ఆకలితో ఉన్నవారికి ఆహారం అనే సమాజం రావాలి: డాక్టర్ రవి కృష్ణ. -ఆహారం వృధా చేయడం సరికాదు: ఆత్మకూరు సుదర్శనం శెట్టి.**

**హెచ్ఐవి బాలల లైఫ్ పరివర్తన కేంద్రానికి లయన్స్ క్లబ్ సహకారం కొనసాగిస్తాం. - డాక్టర్ గెలివి సహదేవుడు.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 16:**
గురువారం ప్రపంచ ఆహార దినోత్సవం పురస్కరించుకుని నంద్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సోమేసుల నాగరాజు అధ్యక్షతన స్థానిక ఎస్.ఆర్.బి.సి. కాలనీ సమీపంలో ఉన్న లైఫ్ పరివర్తన హెచ్ఐవి బాలల కేంద్రానికి, నంద్యాల లయన్స్ క్లబ్ వ్యవస్థాపక సభ్యులు ఆత్మకూరు సుదర్శనం శెట్టి సౌజన్యంతో నెల రోజులకు సరిపోయే ఆహార సరుకులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా దాత ఆత్మకూరు సుదర్శనం శెట్టి, లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యులు డాక్టర్ సహదేవుడు, ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ




ఆకలితో ఉన్నవారికి ఆహారం దొరకదు అన్న పరిస్థితి పూర్తిగా పోవాలని, ఆహారం వృధా చేయరాదనే భావన ప్రతి ఒక్కరిలో రావాలని, ప్రజలకు సరిపడా ఆహార ఉత్పత్తి కోసం స్వయం సమృద్ధి సాధించే దశకు ప్రపంచమంతా చేరుకోవాలన్నదే ప్రపంచ ఆహార దినోత్సవం ప్రధాన ఆశయం అన్నారు. పరివర్తన లైఫ్ సెంటర్ నిర్వాహకులు అబ్రహం కుటుంబం హెచ్ఐవి బాలల సంరక్షణ కోసం చేస్తున్న సేవలు ప్రశంసనీయమన్నారు.
ఈ కార్యక్రమంలో డాక్టర్ రవికృష్ణ, డాక్టర్ సహదేవుడు, ఆత్మకూరు సుదర్శనం శెట్టి లతో పాటు,నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు, కోశాధికారి అమిదేల జనార్ధన్, ఏ.ఎన్.సీ ఆగ్రోస్ నిర్వాహకులు ఆత్మకూరు రవి, లయన్స్ క్లబ్ సభ్యులు వాసు, లైఫ్ పరివర్తన కేంద్రం నిర్వాహకులు అబ్రహం లింకన్, కేంద్రంలో ఆశ్రయం పొందుతున్న హెచ్ఐవి బాలలు పాల్గొన్నారు.

# శబరి నీకు నా ఆశీస్సులు

## అన్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ.

**శబరి వల్లే నేను ఈ రోజు శ్రీశైలం వచ్చానన్న ప్రధాని మోడీ.**

**ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరిని పొగర్తలతో ముంచిన ప్రధాని మోడీ.**



**ఆంధ్ర ప్రగతి కర్నూలు జిల్లా అక్టోబర్ 16:**
శ్రీశైలం పర్యటనలో భాగంగా భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గురువారం ఉదయం 10.15 గంటలకు నంద్యాల జిల్లా ఓర్వకల్లు విమానాశ్రయం కు చేరుకున్నారు. ఓర్వకల్లు విమానాశ్రయంలో రాష్ట్ర గవర్నర్ నజీర్ అహమ్మద్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొనిదెల పవన్ కళ్యాణ్, రాష్ట్ర మంత్రి నారా లోకేష్, రాష్ట్ర మంత్రులు, నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి తదితరులు భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కి ఘన స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రధాన మంత్రికి మంత్రులు, ఎంపీ లను పరిచయం చేస్తూ నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కీ సీఎం పరిచయం చేస్తుండగా వెంటనే స్పందించిన ప్రధాని మోడీ శబరి వల్లే ఈ రోజు నేను శ్రీశైలం వచ్చాను. పార్లమెంట్ లో పలుమార్లు సార్ శ్రీశైలం రండి, శ్రీ భ్రమరాంబ, మల్లికార్జున స్వామి వార్లను దర్శనం చేసుకువాలనీ పిలిచారని అనగానే ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మోడీ జీ మీరు ఎలా ఉన్నారు. సీఎం చంద్రబాబు ఆమె మన నంద్యాల ఎంపీ డాక్టర్ శబరి అనగానే, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వెంటనే స్పందించి అవును నాకు తెలుసుఆమె నన్ను చాలాసార్లు శ్రీశైలానికి రమ్మని పిలుచుకు వచ్చింది. శబరి వల్లే ఈ రోజు నేను శ్రీశైలం వచ్చాను. శబరి మీకు నా ఆశీస్సులు అని ప్రధాన మంత్రి అనగానే అక్కడ ఉన్న మంత్రులు, అధికారులు ఒక్కసారిగా ఆశ్చర్యంకు గురైయ్యారు. ప్రధాన మంత్రి అందరి ముందు పొగడడంతో నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఆనందంకు అవదులులేవు.

# ప్రధాని నరేంద్ర మోడీ పర్యటనను విజయవంతం చేసిన ప్రజలకు ధన్యవాదాలు.

**జనసేన పార్టీ నాయకులు దండు మురళీ కృష్ణ.**

**ఆంధ్ర ప్రగతి కర్నూలు అక్టోబర్ 16:**
జ్యోతిర్లింగం, శక్తిపీఠం కలసి వెలసిన మహా పుణ్యక్షేత్రం స్వరాజ్య స్థాపకుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ చారిత్రాత్మక స్థలమైన శ్రీశైల క్షేత్రానికి విశ్చేసిన ప్రధాని నరేంద్ర మోదీ కి ఆంధ్రప్రదేశ్ జనసేన పార్టీ తరఫున ఘన స్వాగతం పలుకుతున్నామని జనసేన పార్టీ నాయకులు దండు మురళీకృష్ణ తెలిపారు.ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ఎనలేని లబ్ధిని చేకూర్చిన ప్రధాని మోదీ కర్నూల్ లో నిర్వహించిన "సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్" భారీ బహిరంగ సభతో మోదీ ప్రస్తుత రాజకీయాలలో జోష్ నింపారు.పేద, మధ్యతరగతి వర్గాలకు సూపర్ గిఫ్ట్ ఇచ్చింది ఎన్డీయే ప్రభుత్వం అని వ్యాపారాలకు అమ్మకాలకు గిరాకీ పెరిగిందన్నారు.మన ప్రధాని నరేంద్ర మోడీ 16వ తేదీ గురువారం కర్నూలులో - సీఎం చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తో కలిసి ఆంధ్రప్రదేశ్ లో చేపట్టిన రూ.13,429 కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవం చేసి జాతికి అంకితం చేశారు.ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు భవనాశి వాసు మాట్లాడుతూ..మన దేశం ప్రధాని నరేంద్ర మోడీ మన రాష్ట్రనికి, మన ప్రాంతానికి, మన జిల్లాకి



విశ్చేసినందుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమాని విజయవంతం చేసి మన రాష్ట్ర ఖ్యాతిని మరియు మన కూటమి ఐక్యతను దేశానికి చూపించడానికి కృషి చేసిన రాష్ట్ర కాబినెట్ మంత్రులకి, ఎంపీలకు, ఎమ్మెల్యేలకి, ఎమ్మెల్సీలకి, కార్పొరేషన్ చైర్మన్లకు, వివిధ నామినేటెడ్ హోదాలలలో ఉన్న నాయకులకు, కూటమి పార్టీల నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు, నంద్యాల జిల్లా జనసేన పార్టీ తరపున పేరుపేరున హృదయపూర్వక ధన్యవాదాలు.

# ప్రధాని సభను విజయవంతం చేసిన నంద్యాల కూటమి నాయకులకు ధన్యవాదాలు.

**38 వార్డు ఇంచార్జ్ తాటికొండ బుగ్గ రాముడు.**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 16:**
నంద్యాల నియోజకవర్గంలోని నుండి జీఎస్టీ కర్నూలు ప్రధాని సభకు అశేషంగా తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన నంద్యాల నియోజకవర్గ కూటమి నాయకులకు టిడిపి 38 వార్డు ఇంచార్జ్ తాటికొండ బుగ్గరాముడు పత్రిక ప్రకటన ద్వారా ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నియోజకవర్గంలోని నుండి ఆర్టీసీ బస్సులతో పాటు ఇతర నాయకులు ప్రతి నంద్యాల పట్టణంలో నుండి ప్రైవేటు వాహనాల ద్వారా కూడా నాయకులను కార్యకర్తలను తరలించి ప్రధాని సభను విజయవంతం చేశారని, ఈ సభ విజయవంతం చేయటానికి సహకరించిన ప్రతి ఒక్క నా సీనియర్ నాయకుడు కార్యకర్తలకు అలాగే కూటమి నాయకులకు తాను రుణపడి ఉంటామని అన్నారు.

# విశ్వగురువు మోదీ ఆశీస్సులు తీసుకున్న అభిరుచి మధు.!

**...ప్రధాని నరేంద్ర మోదీ నమస్కారానికి ప్రతి నమస్కారం చేసిన అబిరుచి మధు.**

**... మహానేతల కు దక్కని అవకాశం అబిరుచి మధు కు దక్కింది.**

**...జన్మ ,జన్మలకు దక్కని గౌరవం లభించింది....ప్రధాని మోదీ పర్యటన సూపర్ సక్సెస్.**

**...ప్రధాని చేతుల మీదుగా 13,430 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు.**

**...రాష్ట్ర అభివృద్ధి,ఉద్యోగ, వ్యాపారాల కు పెద్దపీట.**




**ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 16:**
రాయలసీమ రత్నాల సీమ అని నానుడి.దేశంలో, రాష్ట్రంలో ఎందరో నేతలు పదవులు పొందుతున్న రాయలసీమ ప్రాంతాన్ని పట్టించుకోవడం లో విఫలం అయ్యారు.రాయలసీమ ను బాగుచేసి నాధుడే కరువైన పరిస్థితుల్లో ఆపద్భాదవుడిలా పిలవని దైవంలా విశ్వగురువు ప్రధాని నరేంద్ర మోదీ రూపంలో రాయలసీమ రత్నాల సీమగా మారడం తధ్యమనిపిస్తుంది.రాష్ట్రం లోని వివిధ ప్రాంతాల అభివృద్ధికి 13,430 కోట్ల పనులకు శంకుస్థాపన చేయడం ఉమ్మడి జిల్లాల ప్రజల అదృష్టంగా భావిస్తున్నారు.ప్రపంచ దేశాల నేతలు ప్రధాని తో కలవాలని తహ ,తహ లాడుతారు.ప్రధాని దర్శన భాగ్యం దగ్గరి నుంచి లభించాలంటే ఎంతో పుణ్యం చేసుకుంటే కానీ దొరకదు. బిజెపి పార్టీలో సామే కార్య కర్తగా చేరి అకుంఠిత దీక్షతో పార్టీ అభివృద్ధికి కృషి చేసిన నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మధు కు గౌరవం దక్కింది.ప్రధాని నరేంద్ర మోదీ శ్రీశైలం పర్యటన లో భాగంగా హెలిప్యాడ్ వద్దకు చేరుకోగానే ప్రధాని కి నంద్యాల బిజెపి జిల్లా అధ్యక్షులు అభివాదం చేయడంతో ప్రధాని అభివాదం చేయడం విశేషం.మహా ,మహా నేతలకు లభించని గౌరవం అభిరుచి మధుకు దక్కింది.ప్రధాని నరేంద్ర మోదీ వద్దకు కొందరికే అనుమతి ఉన్నా ఆ కొద్ది మందిలో విశ్వగురువు అభిరుచి మధు కు దక్కడం ఆయన ఈ జన్మకు చేసుకున్న అదృష్టమే.జన్మ,జన్మ లకు దక్కని గౌరవం అభిరుచి మధు కు దక్కడం బిజెపి శ్రేణుల్లో ఉత్సాహం ఉరకలేస్తుంది.ప్రధాని మోదీ శ్రీశైలం పర్యటన ఖరారు కావడంతో గత 15 రోజుల నుంచి అభిరుచి మధు శ్రీశైలం,కర్నూలు,నంద్యాల ప్రాంతాల్లో కలియ తిరుగుతూ పర్యట సక్సెస్ చేసేందుకు కృషిచేశారు.అనుకున్న సమయం వచ్చింది గురువారం శ్రీశైలం పర్యటనకు దేశ ప్రధాని నరేంద్ర మోదీ హెలిప్యాడ్ కు చేరుకున్నారు.ప్రధాని వెంట రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ వెంట వచ్చారు.ప్రధానిని కలిసే కొద్ది మందిలో అభిరుచి మధు స్థానం దక్కించుకోవడం ప్రధాని వద్ద గుర్తింపుతో అభివాదం చేయడంతో అందరి దృష్టి అభిరుచి మధు వైపు వెళ్ళింది.ఈ సందర్భంగా నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మధు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ నీ కలిసే అదృష్టం దైవ నిర్ణయంగా భావిస్తున్నానని పేర్కొన్నారు.పార్టీకి అంకితమైన వారికి బిజెపి పార్టీ ఎంత గుర్తింపు ఇస్తుందో అర్థం అయిందని అన్నారు.జన్మ,జన్మ లకు దక్కని గౌరవం దక్కిందన్నారు.రాయలసీమ అభివృద్ధికి ఎవరు పట్టించుకొని సమయంలో రాష్ట్రంలో పలు ప్రాంతాల అభివృద్ధికి ప్రధాని నరేంద్ర మోదీ 13,430 కోట్ల అభివృద్ధి పనులకు,శంకుస్థాపనల ప్రారంభోత్సవం చేయడం అదృష్టమన్నారు.2,880 కోట్లతో కర్నూలు 3 పూలింగ్ స్టేషన్ ను అనుసంధానించేలా ఏర్పాటు చేసిన ట్రాన్స్ మిషన్ వ్యవస్థకు శంకుస్థాపన,రూ 4,920 కోట్లతో ఓర్వకల్ కొప్పర్తి పారిశ్రామిక కారిడార్లలో పనులు,రెండు కారిడార్లలో సుమారు రూ 21 వేల కోట్ల పెట్టుబడులు,వీటి ద్వారా లక్ష మందికి ఉద్యోగ అవకాశాలు,రాయలసీమలో పారిశ్రామిక అభివృద్ధికి ఈ కారిడార్లు ఎంతో ఉపయోగపడతాయన్నారు. రూ.960 కోట్లతో సబ్బవరం..షీలా నగర్ రహదారికి శంకుస్థాపన,రూ.1,140 కోట్లతో పీలేరు, కాలురూ నాలుగు వరసల రహదారి విస్తరణ,గుడివాడ,న్యూ జండ్ల మధ్య రైల్వే ఓవర్ బ్రిడ్జ్ కు శంకుస్థాపనతో రాష్ట్రం అభివృద్ధిశలో పయనిస్తుందన్నారు.రాష్ట్ర బిజెపి అధ్యక్షులు పి.వి.ఎన్.మాధవ్ చెప్పిన ప్రకారం రాష్ట్రంలో బిజెపి బలోపేతం కావడానికి ఇదొక నిదర్శనం అన్నారు.గత 15 రోజుల నుంచి దేశ ప్రధాని నరేంద్ర మోదీ పర్యటనకు వస్తున్న సందర్భంగా నంద్యాల లోని వివిధ ప్రాంతాలనుంచి బిజెపి శ్రేణులు 10 వేల మంది జిల్లా వ్యాప్తంగా లక్ష మంది ప్రధాని సభకు బయలు దేరారన్నారూ.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రవాణా,బోజన వసతి కల్పించారన్నారు.కూటమి నాయకులు అందరూ కలసికట్టుగా ప్రధాని మోదీ కి ఘనస్వాగతం పలికారన్నారు.కర్నూలు సమీపంలో జరిగే ప్రధాని ప్రసంగం కోసం ప్రజలు ఆసక్తిగా చూస్తున్నారన్నారు.ప్రజలు ఊహించని వారాలు అశేష జన వాహిని మధ్య ప్రకటిస్తారనే ఆశాభావం వ్యక్తం చేస్తున్నారని అభిప్రాయపడ్డారు.ప్రధాని రాకతో బిజెపి పార్టీ మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు.

# పేదరికాన్ని సంపూర్ణంగా నిర్మూలించాలి.

## సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి.

**ఆంధ్ర ప్రగతి డోన్ అక్టోబర్ 16:**



పి.మహమ్మద్ రఫి,సామాజిక కార్యకర్త,డోన్.

పేదరికం మరియు ఆకలి వెనుక ఉన్న సమస్యల గురించి ప్రజల్లో అవగాహణ పెంచడం కోసం అక్టోబర్ 17 న పేదరిక నిర్మూలణ దినోత్సవాన్ని జరుపుతున్నాయని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి తెలిపారు. మన భారతదేశం లో దాదాపు 7 దశాబ్దాల అతి పెద్ద ప్రజాస్వామ్యం లో అనేక రాజకీయ పార్టీలు ప్రభుత్వాలను ఏర్పాటు చేసి పాలించాయి. అన్ని పార్టీలు పేదరిక నిర్మూలణ గూర్చి మాట్లాడుతూనే వున్నారు.కాని పేదరికం పెరిగిపోతూనే ఉన్నది. కావున పేదరిక నిర్మూలణకు ప్రతి ఒక్కరు కృషి చెయ్యాలని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి కోరారు. అక్టోబర్ 17 న పేదరిక నిర్మూలణ దినోత్సవం పురస్కరించుకొని ఆకలి చావులు లేకుండా చూడాలని వేడుకున్నారు. ఈ మద్యకాలంలో ఒక సర్వే ప్రకారం మన భారత దేశం లో 140 కోట్ల జనాభాలో 19.4%శాతం కోట్ల ప్రజలు పేదరికం తో ఆకలి తో అలమటిస్తున్నారని కొన్ని సర్వేల నివేదిక లో వెల్లడయిందని తెలుస్తుంది.కావున ఆకలి బాధ లేకుండా చూడాలి.సంక్షేమ పథకాలు అన్ని పూర్తిగా పేదరికం లో ఉన్న ప్రజలకు సంపూర్ణంగా అందే విధంగా చర్యలు తీసుకోవాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి వేడుకుంటున్నారు. పల్లెప్రజల రైతులకు కావలసిన అన్ని వసతులను అందించే విధంగా చర్యలు తీసుకోవాలని వేడుకుంటున్నాము. స్వాతంత్ర్యం వచ్చి 7 దశాబ్దాలు దాటబోతుంది. కావున పేదరిక నిర్మూలణకు మన దేశ, రాష్ట్ర ప్రభుత్వాలు ,ప్రజా ప్రతి నిధులు అన్ని రాజకీయ పార్టీలు ,పార్టీలకు అతీతంగా నేతలు, అధికారులు, మీడియా ప్రతి నిధులు ,మేధావులు , ప్రజలు అందరు కలిసికట్టుగా కృషి చెయ్యాలని వేడుకుంటున్నారు. అప్పుడే భారత దేశాన్ని పేదరికం లేని దేశం గా చూడగలమని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి విజ్ఞప్తి చేశారు.

# మోడీ పర్యటనలో అపశృతి.

**ఆంధ్ర ప్రగతి మహానంది అక్టోబర్ 16:**



మోడీ పర్యటనలో అపశృతి చోటు చేసుకున్నట్లు సమాచారం. మహానంది మండలం తిమ్మాపురం గ్రామానికి చెందిన బోడెద్దుల ఆంజనేయులు అనే యువకుడు మోడీ పర్యటనలో భాగంగా శ్రీశైలం క్షేత్రానికి గ్రామస్తులతో కలిసి వారికి కేటాయించిన బస్సులో వస్తుండగా శ్రీశైలం శిఖర క్షేత్రం సమీపంలో రోడ్డుకు అడ్డంగా వేసిన డివైడర్లను గమనించకుండా బస్సు డ్రైవర్ వేగంగా ముందుకు బస్సును నడపడంతో బాధితుడు అస్వస్థతకు గురి కావడంతో మొదట నంద్యాల ప్రభుత్వాసుపత్రికి అనంతరం మెరుగైన వైద్యం కోసం హైదరాబాదులోని ఒక ప్రైవేటు వైద్యశాలకు తరలించినట్లు తెలుస్తుంది. ఇప్పటికే దాదాపు 5 లక్షల రూపాయలు పైనే ఖర్చయినట్లు తెలుస్తుంది. వెన్న ముక్కతో పాటు తలలో కూడా సమస్యలు తలెత్తినట్టు సమాచారం. దీంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నట్టు తెలుస్తుంది. బాధితుని కుటుంబాన్ని ఆదుకుంటారా లేదా అనేది తెలియాల్సి ఉంది.

# సమస్యలపై ప్రశ్నించే వారిని అరెస్టులు, గృహనిర్బంధాలు చేయడం సిగ్గుచేటు.

**కర్నూలులో అరెస్ట్ చేసిన ప్రజా సంఘాలనాయకులను వెంటనే విడుదల చేయాలి.**

**సమస్యలపై ప్రశ్నించే వారిని అరెస్టు చేయడం ప్రజాస్వామ్యమా.?**

**ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నేతలు.**




**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా అక్టోబర్ 16:**ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కర్నూలు పర్యటన సందర్భంగా గురువారం తెల్లవారు జామున నుండి సిపిఎం నాయకులు, ప్రజాసంఘాల నాయకులను బలవంతంగా పోలీసులు అరెస్ట్ చేయడం, గృహనిర్బంధం చేయడం సిగ్గుచేటని ఈ చర్యను ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఏ. రాజశేఖర్, టి. రామచంద్రుడు, జిల్లా కమిటీ సభ్యులు శ్రీనివాసరెడ్డి లు గురువారం ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. దేశాన్ని పరిపాలిస్తున్న మోడీ 11 సంవత్సరాల నుండి రాయలసీమ ప్రాంత అభివృద్ధికి పాటుపడకపోగా, ఇచ్చిన హామీలను ఏమాత్రం అమలు చేయకపోవడం, హామీల అమలు పై ప్రశ్నించాల్సిన రాష్ట్ర కూటమి ప్రభుత్వం మోడీకి వత్తాసు పలకడం దారుణమన్నారు.తాన అంటే తందాన అన్నట్టు మోడీ భజన చేయడం తప్ప ప్రజా సమస్యలను అడగడం చేత కావడం లేదని, సమస్యలపై ప్రశ్నించే వారిని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు నిర్వహించే వారిని మాత్రం అక్రమంగా నిర్బంధించడం వీరికివెన్నతో పెట్టిన విద్య నాయకులు అభివర్ణించారు. ఉమ్మడి కర్నూలు జిల్లాకు రావలసిన పరిశ్రమలు, సాగునీటి ప్రాజెక్టు ల అభివృద్ధి, సిద్దేశ్వరం అలుగు, గుండ్రేవుల ప్రాజెక్టు, శ్రీశైలం కు రైల్వే లైన్ ఏర్పాటు, కడప ఉక్కు సాధన, రైతాంగం పంటలకు మద్దతు ధరలు మొదలగు సమస్యల్ని ప్రశ్నించడం, వాటి సాధన కోసం పోరాడే సిపిఎం నాయకులను, ప్రజా సంఘాల నాయకులను బలవంతంగా పోలీసులను ఇండ్ల వద్దకు పంపించి అర్ధరాత్రి ఇండ్ల నుండి బలవంతంగా ఎత్తుకెళ్లి పోలీస్ స్టేషన్లలో నిర్బంధించడం, గృహ నిర్బంధం చేయడం, పోలీసువార్లతో దౌర్జన్యం చేయించడం ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టుగా అభివర్ణించారు. రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని గౌరవించే వారైతే శాంతియుతంగా ప్రజాస్వామ్య పద్ధతిలో సమస్యల్ని చెప్పుకోవడానికి ప్రజాసంఘాల నాయకులకు ప్రతిపక్షాలకు అవకాశం కల్పించాల్సిన బాధ్యతను ప్రభుత్వం విస్మరించిందన్నారు. ప్రశ్నించే వారిని నిర్బంధించి పోలీస్ కాపల, ప్రహరా ల మధ్య బహిరంగ సభలు జరుపుకొని, తమకు తాముగా గొప్పలు చెప్పుకోవడం తప్ప ఆచరణలో కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధికి ,ప్రజాభివృద్ధికి ఒరగబెట్టింది ఏమీ లేదన్నారు. ప్రభుత్వాలు ప్రజలకు అంత మేలు చేసి ఉంటే స్వచ్ఛందంగా ప్రజలు వచ్చేవారని, నేడు కోట్ల ప్రజాధనం దుర్వినియోగం చేసి, ప్రజలందరినీ ఇబ్బంది పెడుతూ మొత్తం బస్సులన్నింటినీ మీటింగ్ కోసం ఏర్పాటు చేసి ప్రజలతో జై కొట్టించుకోవడం సిగ్గుచేటు అన్నారు. కనీసం జిల్లాలోని ప్రజాప్రతినిధులైన జిల్లాలో అధిక వర్షాల వల్ల నష్టపోయిన రైతాంగం సమస్యలను, కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరలు అమలు జరగక మధ్య దళారుల చేతిలో దోపిడీకి గురవుతూ నష్టపోయి ఆత్మహత్యలు చేసుకుంటున్నా వారి సమస్యలనైనా ప్రధానమంత్రి ముందు మాట్లాడుతారని ఆశిస్తున్నాం. గతంలో ప్రధానమంత్రి మోడీ బహిరంగ సభ సందర్భంగా మంత్రి లోకేష్ ప్రజల్ని ప్రజాసంఘాల నాయకుల్ని స్వచ్ఛందంగా సమస్యల్ని చెప్పుకోవడానికి వినతులు సమర్పించుకోవడానికి అవకాశం కల్పిస్తామని చెప్పిన ప్రధాన మంత్రి గురువారం కర్నూలులో బలవంతంగా ప్రజాసంఘాల నాయకులు అరెస్ట్ చేయించడం నియంతృత్వ పరిపాలనకు నిదర్శనమన్నారు. అరెస్ట్ చేసిన నాయకులనందరిని విడుదల చేయాలని వారు కోరారు.

# మోడీ పర్యటనలో సిపిఎం నాయకుల అక్రమ అరెస్టు సరైంది కాదు.

## రాష్ట్ర అభివృద్ధికి నిధులు అడిగితే అక్రమ అరెస్టులా.? సిగ్గుచేటు.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 16:**




కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11 సంవత్సరాల కాలంలో నాలుగు సార్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వచ్చిన నరేంద్ర మోడీ ఏమాత్రం రాష్ట్ర అభివృద్ధికి నిధులు ఇవ్వకుండా రాష్ట్రాన్ని అప్పుల కూరుకుపోయేలాగున అమరావతి కి నీళ్లు మట్టి ఇచ్చి చేతులు దులుపుకొని మరోసారి 11 వేల కోట్లు ఇస్తున్నామని చెప్పి అది అప్పురూపంలో ఇస్తామని రాష్ట్రాన్ని అప్పులోబులో కూరుకు పోయేలాగా రాష్ట్ర ప్రజలను వంచించే నరేంద్ర మోడీకి నంద్యాల కర్నూలు జిల్లా పర్యటనలు చేయడం సరైంది కాదని రాష్ట్రానికి నిధులు ఇవ్వాలని విభజన హామీలను నెరవేర్చాలని కోరుతూ నిరసన కార్యక్రమాలు చేపడుతున్న సిపిఎం కర్నూలు, నంద్యాల జిల్లాల నాయకుల అక్రమ అరెస్టును ఖండిస్తున్నామని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ నాగరాజు సిపిఎం పట్టణ కార్యదర్శి లక్ష్మణ్ అన్నారు స్థానిక సిపిఎం కార్యాలయంలో వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని విభజించే సమయంలో బిజెపి ప్రతిపక్ష హోదాలో 15 సంవత్సరాల పాటు ప్రత్యేక హోదా ఇస్తాము విభజన హామీలన్నీ నెరవేరుస్తామని చెప్పి నేటికీ 11 సంవత్సరాలు అవుతున్న ఏ ఒక్క గ్రామీణ నెరవేర్చకుండా రాష్ట్రానికి నిధులు కేటాయించకుండా పోలవరం కు నిధులు కేటాయించకుండా విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రవేటీకరణ ఆపుతామని కడపలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని కేంద్రీయ విశ్వవిద్యాలయాల ఏర్పాటుకు అనుమతిని ఇస్తామని ఉత్తరాంధ్ర రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీని ఇస్తామని చెప్పిన విభజన హామీలను తుంగలో తొక్కి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో కూరుకుపోయేలాగున మోడీ మరోసారి మోసం చేసేందుకు రాష్ట్ర ప్రజలను వంచించే కార్యక్రమంలో భాగంగా నంద్యాల కర్నూలు జిల్లాకు రావడం సరైనది కాదని రాష్ట్ర అభివృద్ధికి రాజధాని అమరావతికి ఎంత నిధులు ఇస్తారో తెలియజేయాలని అన్నారు అదేవిధంగా ప్రధాని పర్యటనకు అధికారులు అన్ని రకాలుగా స్కూలు కళాశాలల యాజమాన్యాలను బెదిరించి భయపెట్టి ఇబ్బందులకు గురి చేసే విధంగా వారి నుండి విద్యార్థులందరికీ సెలవులను ఇప్పించి వారి బస్సులను 30 కిలోమీటర్ల కు పైగా దాటించడం సరైంది కాదని అదే అధికారులు ఇతరులు ఎవరైనా బస్సును 30 కిలోమీటర్ల దూరం తీసుకువెళ్తే బస్సును సీజ్ చేసి యాజమాన్యాలపై కేసు నమోదు చేయడం జరుగుతుందని, ఇప్పుడు ఎందుకు ప్రైవేటు యాజమాన్యాల పాఠశాలలకు,కళాశాలలకు సంబంధించిన బస్సులను వాడుతున్నారో చెప్పాలని, అదేవిధంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఆశ, %ఋూూ%, ఆర్పీలను ఇతర స్కీములలో పనిచేసే వర్కర్ల అందరిని తొలగించి వారి స్థానాల్లో తమ అనుమాయుయిలను ఎక్కించేందుకు లక్షల రూపాయలు తీసుకోవడం జరుగుతూనే ఉందని, ఇప్పుడు వాళ్లే ప్రధాని మోడీ మోడీ సభను జయప్రదం చేయడం కోసం కృషి చేస్తున్నారని, ఒక్కొక్కరికి ప్రజలను సమీకరణ చేసేందుకు మూడు నుంచి ఐదు బస్సులను ఇచ్చి ఏం చేస్తారో తెలియదు కచ్చితంగా ప్రజలను తీసుకురావాల్సిందే అని అల్టిమేటం అధికారుల నుండి చోటామోటా కూటమి నాయకుల ఒత్తిడీ ఉందని, సభను సక్సెస్ చేయడం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న స్కీం వర్కర్స్ పై ఇప్పటికైనా కక్షపూరితమైన చర్యలను మానుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రానికి నిధులు కేటాయించాలని, విభజన హామీలను అమలు చేయాలని ప్రధాని నుండి స్పష్టమైన వైఖరి తెలుసుకోవాలని అడిగేందుకు వెళ్తారని అనుమానంతో పోలీసులు సిపిఎం నాయకులను కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేయడం దుర్మార్గమని, అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.

# ప్రపంచ అనస్తీషియా దినోత్సవం సందర్భంగా డాక్టర్ రవికృష్ణ కు సత్కారం.

**అక్టోబర్ 16 ప్రపంచ అనస్తీషియా దినోత్సవం.**

**నంద్యాల మొట్టమొదటి అనస్తీషియా వైద్య నిపుణులు డాక్టర్ రవి కృష్ణ ను సత్కరించిన ఉపాధ్యాయుల బృందం.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 16:**

గురువారం ప్రపంచ అనస్తీషియా దినోత్సవం పురస్కరించుకుని, స్థానిక కళారాధన కార్యాలయంలో నంద్యాల మొట్టమొదటి అనస్తీషియా వైద్య నిపుణులు డాక్టర్ రవి కృష్ణ ను జిల్లా బాషోపాధ్యాయుల సంస్థ అధ్యక్ష కార్యదర్శులు కన్నయ్య, హుస్సేన్ మియా ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత అవ్వారి శేష ఫణి,ఉపాధ్యాయ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి అన్నెం శ్రీనివాసరెడ్డి, బాషోపాధ్యాయుల సంస్థ జిల్లా అధ్యక్షులు కన్నయ్య,ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ 1992లో నంద్యాలకు మొట్టమొదటి అనస్తీషియా వైద్య నిపుణులుగా వచ్చిన డాక్టర్ రవి కృష్ణ గత 33 సంవత్సరాలుగా విశిష్ట అనస్తీషియా వైద్య సేవలు అందించారని కొనియాడారు. కొన్ని వేల శస్త్ర చికిత్సలకు మత్తుమందు ఇచ్చి వివిధ రకాల శస్త్ర చికిత్సల కోసం నగరాలకు నంద్యాల ప్రజలు వెళ్లాల్సిన అవసరం లేకుండా నంద్యాలలోనే జరగడానికి దోహదం చేశారని అన్నారు. మొట్టమొదటి ఎమర్జెన్సీ ఆసుపత్రి సురక్ష ఎమర్జెన్సీ ఆసుపత్రి ఏర్పాటు చేసి 15 సంవత్సరాల పాటు ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగులకు విశేష సేవలు చేశారని గుర్తు చేశారు. కేవలం వైద్యుని గానే కాకుండా కళారాధన వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శిగా నంద్యాల ప్రాంతంలో కళలను విశేషంగా ప్రోత్సహించారని, రచయితగా కథలు,నాటకాలు రాయడమే కాకుండా,నాటక దర్శకులుగా నంద్యాలకు అనేక నంది పురస్కారాలను,వివిధ పరిషత్తు పోటీల రాష్ట్రస్థాయి బహుమతులను తీసుకువచ్చారని, జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులుగా దివ్యాంగులకు నిరంతర సేవలు అందిస్తున్నారని, లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యులుగా నిరంతర సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్నారని, జిల్లా, రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలను నంద్యాలలో నిర్వహించి క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నారని పేర్కొన్నారు. వీరి కృషికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కళా రత్న హంస పురస్కారం, ఉగాది తెలుగు తల్లి పురస్కారం, కందుకూరి రాష్ట్రస్థాయి తెలుగు నాటక రంగ పురస్కారాలు అందజేసి గౌరవించారని అన్నారు. రాష్ట్ర, జాతీయ స్థాయిలో పలు సంస్థల పురస్కారాలు డాక్టర్ రవి కృష్ణ అందుకున్నారని చెప్పారు.



ప్రపంచ అనస్తీషియా దినోత్సవం సందర్భంగా నంద్యాల మొట్టమొదటి అనస్తీషియా వైద్య నిపుణులు డాక్టర్ రవి కృష్ణను సత్కరిస్తున్న ఉపాధ్యాయ సంఘాల నాయకులు.

ఈర్నపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు నరేంద్ర, డాక్టర్ రవి కృష్ణ కు అందజేసిన సన్మాన పత్ర పద్యాలు పాడి వినిపించారు డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ తాను నంద్యాలలో 1992 లో వచ్చానని, అంతకు ముందు అనస్తీషియా వైద్యులు కర్నూలు నుండి వచ్చేవారని, తాను వచ్చిన తర్వాత స్థానికంగానే అనస్తీషియా వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. ప్రస్తుతం నంద్యాల లో దాదాపు 30 మంది అనస్తీషియా వైద్య నిపుణులు సేవలందిస్తున్నారని తెలిపారు.వైద్యునిగా ఈ సేవలు కొనసాగిస్తూ, కళా, సేవా, క్రీడా రంగాలలో తన కృషిని కొనసాగిస్తానని చెప్పారు. అనస్తీషియా దినోత్సవం రోజు తనను గుర్తుంచుకుని సత్కరించిన ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా బాషోపాధ్యాయుల సంస్థ ప్రతినిధులు దామోదర్ విశ్వనాథరెడ్డి సుధాకర్ గౌడ్, లింగమయ్య ముస్తఫా, జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎం.పీ.వి. రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

# కరెంటు షాక్ తగిలి యువకుడు మృతి

## మృతుడి కుటుంబానికి ఐదు లక్షలు ఇచ్చిన డి విష్ణువర్ధన్ రెడ్డి

**కర్నూలుఆంధ్ర ప్రగతి**



కోడుమూరు నియోజకవర్గం కర్నూలు మండలం మునగాలపాడు గ్రామానికి చెందిన కార్యకర్త అర్జున్ కర్నూలు లో జరిగే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సభ కు మునగాలపాడు గ్రామానికి చెందిన కార్యకర్తలతో పాల్గొన్నారు సభా ప్రాంగణం దగ్గర కరెంట్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతిచెందాడు మరియు ఇద్దరూ గాయాలయ్యారూ అన్న విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ కోడుమూరు ఇంచార్జ్ సీనియర్ నాయకులు కేడీసీసీ బ్యాంకు చేర్మెన్ డి విష్ణువర్ధన్ రెడ్డి వెంటనే సభ నుంచి బయట కు వచ్చి హుటా హుటిన ప్రభుత్వ ఆసుపత్రికి బయలుదేరి వెళ్లి మృతుని కుటుంబాన్ని కలిసి వారిని పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు తన సొంత నిధులు నుంచి(5లక్షల )రూపాయలు చెక్ అందజేశారు అలాగే ఈ రోజు మట్టి ఖర్చులకు (20) వేల రూపాయలు నగదు అందజేశారు కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని వారు తెలిపారు కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదారర్చారు మృతుని కుటుంబానికి తాను ఎప్పుడు అండగా ఉంటానని డి విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు జరిగిన పరిణామం గురించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసికెళ్లి అర్జున్ కుటుంబాన్ని ఆదుకుంటామని ప్రభుత్వ పరంగా కూడా సహాయం అందించే విధంగా చర్యలు తీసుకుంటామని డి విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు

